



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
జనవరి 12, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## తెలంగాణలో ఈబీసీల కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌కు వినతి

ఈబీసీల అభివృద్ధికి ప్రత్యేక మంత్రిత్వశాఖ అవసరమని ఈబీసీ సంక్షమ సంఘం డిమాండ్

అగ్రవర్ణ పేద కుటుంబాలకు కూడా అన్ని సంక్షమ పథకాలు వర్తింపజేయాలని విజ్ఞప్తి

ఈబీసీ విద్యార్థుల కోసం స్టడీ సర్కిళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు కోరింపు

సీఎం కార్యాలయానికి వినతిపత్రం సమర్పించిన ఈబీసీ సంక్షమ సంఘం నేతలు

సామాజిక సమానత్వం దిశగా ఈబీసీలకు ప్రత్యేక గుర్తింపు అవసరమని అభిప్రాయం

## సోమనాథ్ పునర్‌నిర్మాణాన్ని వ్యతిరేకించిన శక్తులు ఇప్పటికీ క్రియాశీలమే : ప్రధాని

**విధ్వంస భావజాలానికి ఎదురుగా ఐక్యతే శక్తి అని 'స్వాభిమాన్ పర్వ్' నుంచి మోదీ పిలుపు**

**ఖడ్గంతో కాదు, సంస్కృతి బలంతోనే దేశం ముందుకు సాగిందన్న ప్రధాని వ్యాఖ్య**

**విద్వేష రాజకీయాలను తిప్పికొట్టాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన**

**సోమనాథ్ చరిత్ర పరాజయానికి కాదు, పునర్‌నిర్మాణ విజయానికి ప్రతీక అని స్పష్టం**

**శౌర్యయాత్రతో అమరవీరులకు నివాళి, జాతీయ ఆత్మగౌరవానికి నూతన సందేశం**

సోమనాథ్: వెయ్యేళ్ల చరిత్ర కలిగిన సోమనాథ్ మందిరం కథ విధ్వంసం లేదా పరాజయానికి చిహ్నం కాదని, అది నిరంతర పునర్‌నిర్మాణం, విజయం, ఆత్మగౌరవానికి ప్రతీక అని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఖడ్గం మొనతో ప్రజల హృదయాలను గెలుచుకోలేమని పేర్కొంటూ, విద్వేషం, విధ్వంస భావజాలం ఎప్పటికీ ఓడిపోతుందనే చరిత్రను సోమనాథ్ ఆలయం ప్రపంచానికి చాటిచెబుతోందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా సోమనాథ్ ఆలయ పునర్‌నిర్మాణాన్ని వ్యతిరేకించిన శక్తులు నేటికీ మన మధ్యే ఉన్నాయని, అందువల్ల దేశ ప్రజలు అప్రమత్తంగా, ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.

గుజరాత్‌లోని గిర్ సోమనాథ్ జిల్లాలో ఉన్న ప్రఖ్యాత సోమనాథ్ ఆలయాన్ని ప్రధాని మోదీ ఆదివారం దర్శించుకున్నారు. మహాశివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ సమీపంలోని సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం 'సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్'లో పాల్గొని అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో వేలాది మంది భక్తులను ఉద్దేశించి

(మిగతా 2వ పేజీలో)

## అన్ని వర్గాలకూ ద్రోహం చేస్తున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం: కేటీఆర్

### ప్రజలను మోసం చేస్తామని చెప్పే అధికారంలోకి వచ్చిన సీఎం

**హామీల వర్షం కురిపించి అమలులో పూర్తిగా విఫలం**

**రైతులు, యువత, మహిళలు, ఉద్యోగులందరికీ అన్యాయం**

**కాంగ్రెస్ పాలనతో రాష్ట్రంలో వ్యాపారాలు క్షణత**

**పురపాలక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం తప్పదు**

## నెలాఖరులోగా ఎస్ఎల్‌బీసీ సొరంగపనుల పునఃప్రారంభం

### డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ విధానంలో వెంటనే పనులు మొదలుపెట్టాలి: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్, జనవరి 11 : శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ (ఎస్ఎల్‌బీసీ) సొరంగంలో డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ విధానంలో పనులను ఈ నెలాఖరులోగా ప్రారంభించాలని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్ఎల్‌బీసీ సొరంగ పనుల పురోగతిపై ఆదివారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. సొరంగంలో ఇరువైపులా టన్నెల్ బోరింగ్ మెషీన్లు తొలగించిన నేపథ్యంలో, ఇక ఆలస్యం చేయకుండా డీబీఎం (డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ మోడల్) విధానంలో పనులను పునఃప్రారంభించాలని మంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత

(మిగతా 2వ పేజీలో)

## మేడారం మన గుండెచప్పుడు

### సమ్మక్క-సారలమ్మ జాతర వైభవాన్ని ప్రపంచానికి చాటుతాం: డిప్యూటీ సీఎం భట్టి

ములుగు/తాడ్వాయి, జనవరి 11 : ఆదివాసీ సంప్రదాయాలు, విశ్వాసాల పునాదిపై నిలిచిన సమ్మక్క--సారలమ్మ జాతర వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల గుండెచప్పుడు మేడారం జాతరేనని ఆయన పేర్కొన్నారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, సీతక్క, అడ్లూరితో కలిసి భట్టి విక్రమార్క ములుగు జిల్లా మేడారంలో పర్యటించారు. దేవస్థానం అభివృద్ధి పనులతో పాటు జంపన్న వాగు, ఆర్టీసీ ప్రాంతం, కూడళ్ల సుందరీకరణ పనులను పరిశీలించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం హరిత హోటల్‌లో మీడియాతో మాట్లాడారు. ఆదివాసీ గిరిజనుల విశ్వాసాలు, నమ్మకాలు దెబ్బతినకుండా దేవస్థానం పరిసరాల్లో శాశ్వత నిర్మాణాలు చేపట్టామని భట్టి తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, జాతరకు వచ్చే ప్రతి ఒక్కరికీ సౌకర్యాలు అందేలా

(మిగతా 2వ పేజీలో)

## జమ్మూలోని అంతర్జాతీయ సరిహద్దు సమీపంలో గాలింపు చర్యలు

## సంక్రాంతి రద్దీ: చర్లపల్లి-అనకాపల్లి మధ్య మరో 3 ప్రత్యేక రైళ్లు

## జమ్మూ కశ్మీర్‌లో పాకిస్థాన్ డ్రోన్లపై భారత సైన్యం కాల్పులు

## మంత్రి కోమటిరెడ్డి పరిస్థితి చూస్తే జాలేస్తోంది: హరీశ్‌రావు

రేవంత్ నడుపుతోంది సర్కారా? సర్కస్ కంపెనీనా? అంటూ హరీశ్ రావు ఫైర్

కోమటిరెడ్డికి తెలియకుండానే సినిమా టికెట్ రేట్లపై జీవోలు వస్తున్నాయని విమర్శ

సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన హామీని మరిచారని ఆరోపణ

టికెట్ల దందా వెనుక ఓ రాజ్యాంగేతర శక్తి ఉందని సంచలన వ్యాఖ్యలు

ఈ వ్యవహారంపై గవర్నర్ విచారణ జరపాలని డిమాండ్

# చదువుకు వయసుతో పనిలేదు 18 పట్టాలు అందుకున్న సంస్థాన్ ముద్దుబిడ్డ ఇమ్మడి నాగేష్

## 57 ఏళ్ల వయసులో కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి యోగాలో డిప్లమా కోర్స్‌తో పట్టా!

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ : సంస్థాన్ నారాయణపురం సొంత ఊర్లోనే ప్రభుత్వ పాఠశాలలో చేరిన నుంచి ఇప్పటివరకు వైవిధ్యమైన కోర్సులతో విద్యాభ్యాసం చేస్తూనే 18 పట్టాలు అందుకున్నారు సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన ఇమ్మడి నాగేష్. 57 ఏళ్ల వయసులో ఇటీవల కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి యోగా లో డిప్లమా కోర్సు పూర్తిచేసి పట్టా స్వీకరించారు.

### విద్యా ప్రస్థానం సాగింది ఇలా

స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేశాక మలక్ పేట లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివారు. మల్లేపల్లి లోని ఐటిఐ లో చేరి “హ్యాండ్ కంపోసింగ్ అండ్ ప్రూఫ్ రీడింగు అనే వృత్తి విద్యను అభ్యసించారు. అది కొనసాగిస్తూనే సాయంకాల కళాశాల భవాన్స్ కాలేజీలో బీకాం పూర్తి చేసి ఏకకాలంలో రెండు పట్టాలు అందుకున్నారు. శ్రామిక విద్యాపీఠ నుంచి స్క్రీన్ ప్రింటింగ్, సెట్పిన్ సంస్థ నుంచి రిఫ్రిజిరేటర్ అండ్ ఎయిర్ కండిషన్ వృత్తి విద్యా శిక్షణ పూర్తి పూర్తిచేసుకుని పట్టాలు స్వీకరించారు.

### ఉద్యోగ ప్రయత్నం

ఐటీఐ లో అందుకున్న పట్టాతో రాజ్యసభ సెక్రటేరియట్ కు వెళ్లి 2000లో ప్రూఫ్ రీడర్ ఉద్యోగానికి పోటీ పరీక్ష రాశారు. స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ద్వారా జూనియర్ హిందీ ట్రాన్స్ లేటర్, బ్యాంకులలో, హిందీ ఆఫీసర్ పోస్టులకు పోటీపడ్డారు. ఓవైపు ఉద్యోగ ప్రయత్నం చేస్తూనే మరిన్ని కోర్సులు చదివి తన అర్హతలు పెంచుకొని పట్టాలు అందుకున్నారు.

### భాషా కోర్సుల్లో పట్టాలు

ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి హిందీ, సంస్కృతం, ఇంగ్లీష్ లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పట్టాలు పొందారు. సెంట్రల్ హిందీ డైరెక్టరేట్ నుంచి హిందీలో డిప్లమా, హెచ్పిఎస్ నుంచి విద్వాన్, న్యూఢిల్లీలోని రాష్ట్రీయ సంస్కృత సంస్థాన్ నుంచి ప్రవేశ్ పట్టాలను సాధించారు. వైద్యంపై ఆసక్తితో యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నుంచి ఓషధి వక్షశాస్త్రంలో పీజీ డిప్లొమా చేశారు. కరోనా సమయంలో అందరూ ఇళ్లల్లో కూర్చుంటే ఇతను మాత్రం నోయిడాలోని ఎన్ఐఓఎస్ నుంచి హోమియో వైద్యంలో సర్టిఫికెట్ కోర్స్ పూర్తి చేశారు. కుటుంబ పోషణ కోసం వివిధ దినపత్రికల్లో అనువాదకుడిగా, బండ్లగూడ జాగిర్, హిందూపూర్ లోని ప్రైవేటు కళాశాలలో యోగా మాస్టర్ గా, హిందీ పండితుడిగా, ఇబ్రహీంపట్నంలోని కళాశాలలో హిందీ లెక్చరర్ గా, చౌటుప్పల్ లోని కళాశాలలో ఇంగ్లీషు లెక్చరర్ గా ఉద్యోగాలు చేస్తూనే తన చదువును కొనసాగించారు. ఇప్పు నుంచి పీజీ డిప్లమా ఇన్ ట్రాన్స్లేషన్ స్టడీస్, ఐఏఎస్ఈ నుంచి హెచ్ పి టి, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి సంస్కృతంలో సీనియర్ డిప్లమా పూర్తి చేసి సర్టిఫికెట్లు అందుకున్నారు. ఇతని అనువాద అర్హతలకు గాను నేషనల్ ట్రాన్స్లేషన్ మిషన్లో సభ్యత్వం లభించింది.

### సేవా కార్యక్రమాలు

సమాజానికి తన వంతు సేవ చేయాలని భావనతో రామకృష్ణ మఠం ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. తన సొంత ఊరైన సంస్థాన్ నారాయణపురంలో “గ్రామ శ్రీ” కార్యక్రమం లో ఉచిత వైద్య శిబిరాలు, విద్యార్థులకు యువతకు వ్యక్తిత్వ వికాస శిక్షణ శిబిరాల నిర్వహణలో వాలంటీర్ గా పనిచేస్తున్నారు. ఒకటి రెండు సర్టిఫికెట్లు సాధించడానికి నానా కష్టాలు పడుతున్న విద్యార్థులకు ఇమ్మడి నాగేష్ సాధించిన 18 సర్టిఫికెట్ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయి. చదువుకు వయసు వద్ద కాదని, జీవిత కాలం విద్యార్థిగా కొనసాగుతూ ఆదర్శంగా నిలవచ్చునని నిరూపించారు ఇతను.

# నేడు యువతని మేలుకొలిపిన స్వామి వివేకానంద జయంతి

## జనవరి 12 జాతీయ యువజన దినోత్సవం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : వివేకానందుడు ఒక వ్యక్తి కాదు.. ఒక సామాజిక చైతన్యం! నీ సైజాని సైతం ఉత్తేజితం చేయగల శక్తి ఆయన మాటలకు ఉంది అందుకే దేశ విదేశాల యువత నేటికీ ఆయనను అనుసరిస్తున్నారు. ప్రస్తుత సమాజంలో యువజనులు ఎదుర్కొంటున్న ఎన్నో ఒత్తిళ్లు వారికి ఎదురయ్యే మరెన్నో ప్రశ్నలకు తానే ఒక సమాధానం

“నిన్నటి కంటే నేడు మెరుగ్గా ఉండాలి... నువ్వు రేపటి నడిపించాలి... వివేకానందుడు ఒక్కటే చెప్పాడు ఆగిపోవద్దు.!

నిన్ను నువ్వు తీర్చిదిద్దుకోవడానికి తను బాట వేశాడు...

దేశ యువతకు దిక్సూచిలా వెలిగాడు ఎన్నాళ్ళైనా ఆయన మాటలు స్ఫూర్తి మంత్రాలు

మరి వాటి నుంచి మనం నేడు కొత్తగా ఏం నేర్చుకోవచ్చు. “

సామాజిక ఎదుగుదల వ్యక్తిగత వికాసానికి చదువు చాలా ముఖ్యమని ఆ నందుడు భావించాడు. నేటి సమాజంలో చదువు అంటే కేవలం డిగ్రీలతో సాధ్యమయ్యేది కాదు నిరంతరం మనల్ని మనం మెరుగుపరుచుకుంటూనే ఉండాలనే ఆలోచన నన్ను ఈ అంశం బలపరుస్తుంది కెరియర్లో మెరుగైన స్కిల్స్, నేర్చుకోవడం అనుబంధాలను మరింత సుస్థిరం చేసుకునేందుకు ఎఫర్స్ పెట్టడం రెండు మనకు చాలా అవసరం ఎందుకంటే ప్రస్తుతం మిలీనియల్స్ జాన్ జి ఎదుర్కొన్న అతిపెద్ద సవాలలో ఇవే ముఖ్యమైనవి

### క్రమశిక్షణ కఠోర శ్రమ

తీసుకున్న నిర్ణయాలను అమలు చేయాలన్న.. లక్ష్యాలను చేరుకొని గెలుపు బాగుంట ఎగురవేయాలన్నా... క్రమశిక్షణతో కూడిన కఠోర శ్రమ అవసరమన్నది నందుడి మార్గం.! అంతేగా మరి శ్రమించకుండా వచ్చేది కాలం పెట్టే పరీక్షలో గెలవదా..! ఎంతటి విద్యావంతులైన గొప్పవారైనా క్రమశిక్షణ లేక కుప్పకూలిపోయిన దాఖలు మనం చూడలేదా.! అందుకే ఈ రెండు అంశాలను ఎప్పుడూ విస్మరించకూడదు

### వివేకానందుడు చూపిన మార్గం ఇదే.!

### “నువ్వు బలహీనుడివి కాదు.... నీకు నువ్వు తక్కువగా అనుకోవడమే నీ సమస్య.

### నేను భయాన్ని అసహ్యించుకుంటూ బలహీనతను పాపంగా భావిస్తా...

ఉరకలేసే ఉత్సాహంతో శక్తి ప్రేమను నింపు సేవ అంటే దానం కాదు బాధ్యత వేగంగా నడుము కానీ ఓపికతో ఉండు తప్పు చేయడానికి ధైర్యం ఉండకూడదు సత్యం కోసం లేని తెగువ తెచ్చుకో ఏది చేయాలి..! ఏది వదిలేయాలి..! ఎక్కడ మొదలు పెట్టాలి..! తెలుసుకో



భయమే అపజయం నిశ్శబ్దంగా నిలబడు నిన్ను నువ్వు నమ్ము ఒక్క ఈరోజు నువ్వు నీ భయాన్ని ఓడించావా.! నీ శక్తిని ఉపయోగించావా.! ఇతరులకు సాయం చేశావా.! ఈ ప్రశ్నలకు నీ సమాధానం అయితే నిన్ను నేను చూడాలనుకున్నది ...!

స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

# సంక్రాంతి పండుగకు ఎంతో విశిష్టత ఉంది

## ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

## హిమాయత్ నగర్ డివిజన్ లో ముగ్గుల పోటీ

## నిర్వాహకులు నర్సింగ్ గౌడ్, శోభారాణిలను అభినందించిన మాజీ ఎమ్మెల్యే

హైదరాబాద్, వార్త మిర్రర్ : ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలోని హిమాయత్ నగర్ బూత్ నెంబర్ 5, 19 లలో నిర్వహించిన సంక్రాంతి పండుగ సంబరాలలో భాగంగా ముగ్గుల పోటీ నిర్వహించారు. ముగ్గుల పోటీలను బిజెపి సీనియర్ నేతలు కొయ్యాడ నర్సింగ్ గౌడ్, శోభా రాణి భాను వంశీ ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి హాజరై విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో పండగలకు ఎంతో విశిష్టత ఉన్నదని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు పండగల విశిష్టతను తెలియజేసి, హిందూ ధర్మ యొక్క గొప్పతనాన్ని వివరించాలని సూచించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించిన బిజెపి సీనియర్ నేతలు నర్సింగ్ గౌడ్ శోభా రాణి భాను వంశీ లను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో

డివిజన్ బిజెపి మాధవి, నాయకులు ప్రసాద్, నర్సింగ్ ముదిరాజ్ , రాజు గౌడ్ , కవిత, శ్రీధర్, నరహరి, నవీన్, వేణు గోపాల్, మహిళా మోర్చా అధ్యక్షరాలు వాణి , కౌసల్య, అపేక్ష, అభయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా శ్రీనివాస్ , యశోద రాణిపాశం విద్య ( హై కోర్టు న్యాయవాది ) వ్యవహరించారు.

## రాచకొండ పేరుమీద జిల్లా ఏర్పాటు చేయాలి

### పర్యాటక పరిరక్షణ సమితి అధ్యక్షులు బద్దుల కృష్ణ కుమార్ యాదవ్

రాచకొండ కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేయాలని రాచకొండ చరిత్ర పర్యావరణ పర్యాటక పరిరక్షణ సమితి అధ్యక్షులు బద్దుల కృష్ణ కుమార్ యాదవ్ పత్రికా ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రాచకొండ గొప్ప చారిత్రక నేపథ్యం ఉన్న ప్రాంతాన్ని పరిగణలోకి తీసుకొని గత ప్రభుత్వం రాచకొండ కమిషనరేట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇటీవల ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కొరకు రాచకొండ కమిషన్ ని తొలగించి ఆ పేరు మీద మల్కాజ్గిరి కమిషనరేట్ ఏర్పాటు చేశారు. ఈ అంశం మీద గతంలో ప్రభుత్వాన్ని ఎన్నోసార్లు విన్నవించుకున్న స్పందన అంతంత మాత్రంగానే ఉన్నదని ఆయన అన్నారు. రాచకొండ ప్రాంతాన్ని రాజధానిగా చేసుకొని రాష్ట్ర కూటులు, తూర్పు చాళుక్యులు, కొందరు చోళులు వీరు రాష్ట్ర కూటులు సామంతులు ఆ తర్వాత వీరు కాకతీయుల సామంతులుగా మారారు ఈ ప్రాంతం కాకతీయుల పాలనలో పద్మనాయకుల పాలనలో అన్నపూర్ణ రాజ్యముగా వర్ధిల్లిందని చరిత్రకారులు చెప్తున్నారు. ఈ ప్రాంతంలో మొదటిగా గొలుసుకట్టు చెరువులను కుంటలను ప్రారంభించింది కొందరు చూడు ఆ తర్వాత కాకతీయ సామంతులుగా ఉండి వందలాది చెరువులు కుంటలు నిర్మించి వ్యవసాయానికి అగ్రపీఠమేశారు ఆ తర్వాత కాకతీయుల కాలంలో రాష్ట్రంలోని పేరున్న లక్కవరం చెరువు పాకాల చెరువు పానగల్లు చెరువు లాంటి వందలాది చెరువులు తెలంగాణ ప్రాంతంలో నిర్మించబడినవి ఈ ప్రాంతంలో కాకతీయుల శిల్పకళా వైభవం వర్ధిల్లింది పద్మనాయకుల పాలన కాలంలో ఆలయాల నిర్మాణంతోపాటు చెరువుల నిర్మాణాన్ని కలిపి నిర్మించిన గొప్ప సంస్కృతి రాచకొండ సొంతం ఈ ప్రాంతం ఎంతోమంది కవులకు ఆశ్రయమిచ్చిన రాజ్యము మహాకవి పోతన ఈ ప్రాంతంలో ఉండి భోగిని దండకం రాశారు అతను రాసిన మహాభారత రామాయణ అనేక పద్యాలు ఈ ప్రాంతంలోని సామాన్యుల నాలుకల మీద ఇప్పటికీ దొర్లుతూనే ఉన్నాయి హైదరాబాదు నగరానికి కూతవేటు దూరంలో ఉండి ఎంతో చారిత్రక నేపథ్యం ఉన్న రాచకొండ సుమారు 40 కిలోమీటర్ల మానవ నిర్మితమైన రాతి కట్టడం భోగం దాని మంచం కోటలోపల రామాలయం గోపికృష్ణ ఆలయం రాచకొండ శివలింగం లక్ష్మనరసింహ ఆలయం రాచకొండ చుట్టుపక్కల ఉన్న లక్ష్మనరసింహ గుహ సరళ మైసమ్మ ఆలయం ఆదిమావిష్ణ ఆలయం శివలింగ ధ్వజస్తంభం మైలారం శివాలయంలోని బ్రహ్మసూత్ర శివలింగం అదేవిధంగా దరి మల్లన్న గుట్టదర్శించడానికి నిత్యం భక్తులు పర్యాటకులు వస్తూ పోతూ ఉన్నారు హైదరాబాద్ నగరానికి కూతవేటు దూరంలో ఉండి విజయవాడ హైవే నాగార్జునసాహి అంతర్జాతీయ విమానాశ్రయానికి 40 కిలోమీటర్ల దూరంలో ఉండి ఇప్పటికి అభివృద్ధికి నోచుకోని ప్రాంతం ఉన్నదంటే అది రాచకొండ అని చెప్పవచ్చు ప్రభుత్వం ఇప్పటికైనా రాచకొండ పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి ప్రస్తుత ప్రభుత్వం రాచకొండని పర్యాట కేంద్రంగా అభివృద్ధి చేస్తూ ఆ పేరు ప్రపంచ పర్యాటక పటంలో ఉండేటట్లు ఆ ప్రాంతానికి గొప్ప గుర్తింపుగా రాచకొండ పేరు మీద ఇబ్రహీంపట్నం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలి గతంలో ఇబ్రహీంపట్నం పద్మనాయకుల పాలనలో వీరపట్టంగా అంతర్భాగమై ఉండేది ఈ జిల్లా పరిధిలో సమస్త నారాయణపురం చౌటుప్పల్ నాంపల్లి మర్రిగూడెం మాల్ దేవరకొండ లోని కొన్ని ప్రాంతాలని కలిపి జిల్లా గాని లేదంటే ఆ పేరు మీద ఒక నియోజకవర్గం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారని ఆయన అన్నారు నల్లగొండ జిల్లాలో కొత్త ప్రాంతం దేవరకొండ జిల్లాలలో కొంత ప్రాంతం కలిపి ఒక కొత్త జిల్లా ఏర్పాటు చేస్తే మనము చరిత్రని గుర్తించినట్లుగా ఉంటుందని ఈ దిశలో ప్రభుత్వం ఆలోచన చేయాలని ప్రభుత్వాన్ని కోరారు

## రాచకొండలో ఫిలిం సిటీ ఏమైంది?!

హైదరాబాద్, వార్త మిర్రర్ : గత అసెంబ్లీ ఎన్నిక పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాచకొండ ప్రాంతాన్ని ఫిలిం సిటీగా చేస్తానని ఇచ్చిన హామీ ఏమైందని రాచకొండ పర్యావరణ పర్యాటక పరిరక్షణ సమితి అధ్యక్షుడు బద్దుల కృష్ణ కుమార్ యాదవ్ గుర్తు చేశారు. ఈ రాచకొండ ప్రాంతం ఎంతో చారిత్రక ప్రాధాన్యత కలిగిన ప్రాంతమని ఈ ప్రాంతాన్ని రాజధానిగా చేసుకొని సుమారు 150 సంవత్సరాల పాటు రాజులు పరిపాలించిన నేల అని అన్నారు. రాజులు పరిపాలించిన కాలంలో కొన్ని వందల దేవాలయాలు ఇక్కడ నిర్మాణం జరిగిందని ఎంతో చారిత్రక ప్రకృతి సంపద కలిగిన రాచకొండను అభివృద్ధి చేసుకోవలసిన అవసరం ఈ ప్రాంత ప్రజలకు ఉన్నదని స్థానిక ప్రజలు నాయకులు ఈ ప్రాంతం అభివృద్ధి కోసం ప్రయత్నం చేయాలని కోరారు.

## జమ్మూ కశ్మీర్‌లో పాకిస్థాన్ డ్రోన్లపై భారత సైన్యం కాల్పులు

జమ్మూ కశ్మీర్‌లోని నౌషెరా సెక్టార్లో ఆదివారం సాయంత్రం పాకిస్థాన్ వైపు నుంచి వచ్చిన డ్రోన్‌లపై భారత సైన్యం కాల్పులు జరిపింది. లైన్ ఆఫ్ కంట్రోల్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సైనిక వర్గాల సమాచారం ప్రకారం.. పలు డ్రోన్లు గగనతలంలో కనిపించాయి. డ్రోన్లు ఆయుధాలు లేదా మత్తు పదార్థాలు వదిలి ఉండవచ్చన్న అనుమానంతో సైన్యం ఆ ప్రాంతంలో విస్తృతంగా శోధిస్తోంది. నిన్న కూడా పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే) వైపు నుంచి వచ్చిన ఒక డ్రోన్, సాంబా సెక్టార్లో ఆయుధాల సరుకును వదిలింది. డ్రోన్లను అడ్డుకోవడానికి సైన్యం మెషిన్ గన్స్‌ను వినియోగించింది. డ్రోన్ల ద్వారా సరిహద్దు ప్రాంతాల్లో అక్రమంగా ఆయుధాలు, మత్తు పదార్థాలు తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ సంఘటనతో సరిహద్దు ప్రాంతాల్లో భద్రతా పరిస్థితులు మరింత కఠినతరమయ్యాయి. సైన్యం అప్రమత్తంగా ఉండి ప్రతి కదలికను గమనిస్తోంది. ఈ ఘటనపై మరిన్ని వివరాలు వెలువడే అవకాశం ఉంది.

## లక్ష్మీనృసింహ స్వామి కళ్యాణ మహోత్సవంలో రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి జనవరి 11 వార్త మిర్రర్ ప్రతినిధి:– తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామం స్వయంభూ శ్రీ శ్రీ శ్రీ వేదాద్రి లక్ష్మీనృసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం స్వామి కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో ఎంపీ మల్లురవి,కసిరెడ్డి నారాయణ రెడ్డి తో కలిసిస్వామి కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి స్వామి వారి కళ్యాణం అనంతరంస్వామి వారి దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి,లక్ష్మినృసింహ స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలందరి పై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఊర్కొండ కోసం కొనసాగుతున్న నిరాహార దీక్ష- ఎమ్మెల్యే తక్షణమే స్పందించాలి

### - నాగర్ కర్నూల్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు వాగులాస్ నిరంజన్ గౌడ్

కల్వకుర్తి జనవరి 11 వార్త మిర్రర్ ప్రతినిధి:ఊర్కొండ మండలట కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ లో నుండి తొలగించి జడ్చర్ల రెవెన్యూ డివిజన్ లో కలపడాన్ని నిరసిస్తూ జేఏసీ తరఫున నిరసన కార్యక్రమాల్లో ఆదివారం రెండవ రోజు నిరసన కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుంది. మండలంలోని ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్క గ్రామం నుండి ఈ యొక్క దీక్షా శిబిరానికి పార్టీలకు అతీతంగా నాయకులు యువకులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై దీక్షా శిబిరంలో పాల్గొనీ ఈ నిరసన మరో తెలంగాణ ఉద్యమంలో కొనసాగుతుంది. ఊర్కొండ మండలాన్ని కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ లోనే కొనసాగించాలని,జేఏసీ నాయకులు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిని అసెంబ్లీలో మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే మరో తెలంగాణ ఉద్యమాన్ని చూడాల్సి వస్తుందని అన్నారు.

## అష్టమి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ..

వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి జనవరి 11 ఆదివారం భానువాసరే పుష్యమాసం శుక్ల పక్షం అష్టమి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ. సూర్య భగవానుని విశిష్టత ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.తదియ పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. తదనంతరం అమృత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేయడం జరిగినది. తదనంతరం సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు కట్టారు. ఇట్టి కార్యక్రమములో ఫౌండర్ అండ్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, మేనేజంగ్ ట్రస్ట్ గట్టు రాజేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ వోద్నాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వడ్లగట్ట శంకర్, సహాయ కార్యదర్శి భారతాల రాజసాగర్, వేముల రాజేష్, అర్చకులు నరేష్, పాల్గొన్నారు.

## దళిత రాజ్యాధికార సమితి క్యాలెండరు ఆవిష్కరించిన..సురేష్

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 11 : ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ నందనవనం కాలనీలొ దళిత రాజ్యాధికార సమితి ఆడపు లక్ష్మణ్ ఆధ్వర్యంలో లక్కీ హోటల్ దగ్గర దళిత రాజ్యాధికార సమితి క్యాలెండరు ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా దళిత రాజ్యాధికార సమితి అధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ , మైనారిటీ, ఐక్యత కోసం పాటు పడుతున్న దళిత రాజ్యాధికార సమితి రానున్న రోజులలో బీసీ, ఎస్సీ, ఎస్టీ , మైనారిటీ లకు ఏ సమస్యలు వచ్చిన మేము ముందు ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమం లో దళిత రాజ్యాధికార సమితి మహిళ అధ్యక్షురాలు జంబూల అరుణ, సలహాదారు నల్ల కృష్ణ,ప్రధాన కార్యదర్శి అజర్ ఆలం,బహుజన నాయకులు నందనవనం కాలనీ అధ్యక్షులు జువ్వగని రాజు గౌడ్,కె వెంకటేష్,కె.అంజయ్య యాదవ్, కొమ్ము ఆనంద్,సంపత్,సాయి యాదవ్, మద్దిలేటి మేడి యాదగిరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# హిందూధర్మ పరిరక్షణే ఆర్.ఎస్.ఎస్ ధ్యేయం...లియువత స్వామి వివేకానంద లా తయారవ్వాలి...

### ఆర్. ఎస్. ఎస్ ధర్మపురి ఖండ కార్యవాహ్ శ్రీకాంత్ జీ....

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 11హిందూ సమాజం చాలా గొప్పదని ప్రతి హిందువు తన బాధ్యత తెలుసుకోవాలని ఒక బీద కుటుంబం నుంచి వచ్చిన పరమపూజనీయ డాక్టర్ కేశవరావు బలిరాం పంత్ హెడ్గేవార్ 1925 లో విజయధశమి రోజున సంఘాన్ని స్థాపించి నేటికి 100 సంవత్సరాలు పూర్తయ్యాయని రాయికల్ లో ఆర్. ఎస్. ఎస్ ధర్మపురి ఖండ కార్యవాహ్ శ్రీకాంత్, ఇటిక్యాల లో రాయికల్ ఖండ కార్యవాహ్ వేల్పుల స్వామి యాదవ్ లు అన్నారు. రాయికల్, ఇటిక్యాల లో ఆర్. ఎస్. ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాతి ఉత్సవం, వివేకానంద జయంతి లలో పాల్గొని మాట్లాడుతూ ఆర్. ఎస్. ఎస్ నిత్యశాఖ మాధ్యమంగా వ్యక్తి నిర్మాణే ధ్యేయంగా పని చేస్తుందని, శతజయంతి ఉత్సవాల సందర్భంగా హిందూ సమాజంలో పంచపరివర్తన్ ద్వారా సనాతన ధర్మాన్ని, దేశాన్ని, ప్రకృతిని పరిరక్షించుకోవచ్చని అన్నారు. సంఘం ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తుందని, స్వతంత్ర పోరాటంలో ఆర్.ఎస్.ఎస్ కూడా పాల్గొన్నదని, జగద్గురు ఆదిశంకరాచార్యులను, భగవద్ రామానుజులను హిందువులందరూ కూడా ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు. సంక్రాంతి పండుగ దక్షిణాయన పుణ్యం కాలం నుండి ఉత్తరాయన పుణ్య కాలం మొదలవుతుందని, సంక్రాతి ని రైతులందరూ కూడా సంతోషంగా జరుపుకునే పండుగలలో సంక్రాంతి ఒకటని పండుగ విశిష్టతను, స్వామి వివేకానంద యువతకు ఇచ్చిన సందేశాల

గురించి కూడా తెలియజేశారు. హిందువులంతా సంఘటితం కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రాయికల్ 110 మంది, ఇటిక్యాలలో 14 మంది స్వయంసేవకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ నంది హిల్స్ ఈస్ట్ కాలనీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 11 : న్యూ నంది హిల్స్ ఈస్ట్ కాలనీ అసోసియేషన్ రోడ్ నెంబర్ 18 నుండి 24 వరకు ఈస్ట్ కాలనీ అసోసియేషన్ గా ఏర్పడింది. రోడ్ నెంబర్ 23 చౌరస్తాలో ఆదివారం జరిగిన సమావేశంలో కాలనీవాసులు అందరూ కొత్త ఏర్పడిన నూతన కమిటీ న్యూ నంది హిల్స్ ఈస్ట్( రోడ్ నంబర్ 18 నుండి 24) ని ఏకగ్రీవంగా ఏన్నుకున్నారు కాలనీ రెసిడెంట్స్ న్యూ నందిహిల్స్ ఈస్ట్ గౌరవ అధ్యకులు గా కృష్ణారెడ్డి ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా కడపర్తి శ్రీనివాసరావు వర్కింగ్ ప్రెసిడెంట్ గా కిషన్ నాయక్ ఉపాధ్యక్షులుగా పి. నగేష్ అదేవిధంగా మిగతా కార్యవర్గ సభ్యులురాంరెడ్డి నరసింహ రావు,అర్జున్ రావు అసోసియేట్ అధ్యక్షులుగా సివి రమణారావు, సురేష్ రావు ఉమెన్ వైస్ ప్రెసిడెంట్ గా రుక్మిణి ఉమెన్ సెక్రటరీగా చంద్రకళ జనరల్ సెక్రెటరీగా సింగం రాజు సెక్రెటరీలుగా వెంకటస్వామి, బక్కయ్య, అశోక్ రెడ్డి కోశాధికారిగా బహుమతి రావు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా ఎం రవీందర్ రెడ్డి మధుసాగర్ లక్ష్మణ్ నాయక్ సైదులు కృష్ణ సంతోష్ గంగాధర్ దివాకర్ రెడ్డి నాగచరి గోపి కిషన్ సిహెచ్ రవి సలహాదారు గా రాజేశ్వరరావు ఎన్నుకోవడం జరుగుతుంది

## ఆర్ఎంపి, పిఎంపి క్యాలండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 11ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన రాయికల్ మండల ఆర్ఎంపి, పిఎంపి అధ్యక్షులు చెలిమేల మల్లేశం అనంతరం ఆర్ఎంపీ, పీఎంపీ నూతన సంవత్సర క్యాలండర్ ను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చేతుల మీదగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చెలిమేల మల్లేశం, ప్రధాన కార్యదర్శి రొట్టె శ్రీధర్, కోశాధికారి మహ్మద్ సమీర్, ఉపాధ్యక్షులు వేముల రాము, సంయుక్త కార్యదర్శి ధనకంటి ప్రవీణ్, గౌరవ సలహాదారులు పిపోజి మహేందర్ బాబు, మోర వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు సల్లూరి తిరుపతి, కార్యవర్గ సభ్యులు పారిపెల్లి మహేష్, బోగ రాము, బైరి నుకేష్, మోర శంకర్, రోండ్ల రాజేశం, కాయితి సంజీవ్, నామ్ శ్రీనివాస్, అజయ్, జంగిలి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## కపిల్ గ్రూప్ మార్కెటింగ్ సర్వీస్ లో కల్వకుర్తి రెండవ స్థానం

కల్వకుర్తి జనవరి 11 వార్త మిర్రర్ ప్రతినిధి:– కపిల్ గ్రూప్ మార్కెటింగ్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ క్లస్టర్ వైభవ్ 1 మార్కెటింగ్ మేట్ కల్వకుర్తి బ్రాంచ్ 1 టాపర్ బావండ్ల మధు,2 టాపర్ గొడుగు బాల్ చందర్ గా నిలవడం జరిగింది.కల్వకుర్తి కపిల్ చిట్ ఫండ్స్ మేనేజర్ రమేష్ గౌడ్ సలహా మెరకు హైదరాబాద్ క్లస్టర్ లొ కల్వకుర్తి బ్రాంచ్ ఏజెంట్లు ద్వారా రెండవ స్థానంలో నిలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ నారాయణరెడ్డి. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాములు. మధుసూదన్ రెడ్డి. డైరెక్టర్ నరసింహ గౌడ్. కల్వకుర్తి మేనేజర్ రమేష్ గౌడ్. ఏజెంట్స్. భావండ్ల మధు. పులిగిల్ల మధుసూదన్ రావు. గొడుగు బాల్ చందర్. కావలి గణేష్. జె శీను. వి లక్ష్మణ్. కె విజయ్ కుమార్. రాఘవేందర్. ఎన్ సత్యం. వి అఖిల్. బి అరవింద్. తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ నాయకుడు బెల్లంకొండ నరసింహ గౌడ్

సంస్థాన్ నారాయణపూర్ జనవరి 11( వార్త మిర్రర్) ఇటు వల్లే మరణించిన సింగపంగా నరేష్ అంతక్రియలు కీ తమ కుటుంబానికి 50 కిలోల బియ్యం ఐదు లీటర్ల నూనె డబ్బా అందించిన బిఆర్ఎస్ నాయకుడు బెల్లంకొండ నరసింహ గౌడ్ఇందులో పాల్గొన్నవారు బి ఆర్ఎస్ గ్రామ శాఖ ఎదుటి తిరుమలేశా బి ఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ గడ్డం పెంటయ్య, టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు బైకని సైదులు,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తండా శ్రీనివాస్ గౌడ్,తండా యాదయ్య గౌడ్ ,కొండూరి నర్సింహా గౌడ్, గడ్డం అంజయ్య, టిఆర్ఎస్వి యూత్ వింగ్ నాతి రాజు గౌడ్, తెరాస యూత్ ప్రెసిడెంట్ తండా మహేందర్ గౌడ్

## గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా

### - జేపల్లి గ్రామ సర్పంచ్ అమినా అశోక్ రాథోడ్

కల్వకుర్తి జనవరి 11 వార్త మిర్రర్ ప్రతినిధి:

– గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని జెపల్లి గ్రామ సర్పంచ్ అమీనా అశోక్ రాథోడ్ అన్నారు. గ్రామ పంచాయతీలో ప్రజలకు త్రాగునీటి సరఫరా చేసే వాటర్ ట్యాంకీలను శుభ్రం చేసేందుకు సీమికల్ మిషన్ ద్వారా శుభ్రపరిచే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అమినా అశోక్ రాథోడ్ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ అమినా అశోక్ రాథోడ్ మాట్లాడుతూ.. “ప్రజల ఆరోగ్యం ఎంతో ముఖ్యమైనది. ప్రతి ఇంటికి పరిశుభ్రమైన త్రాగునీరు అందేలా నిత్యం శ్రద్ధ తీసుకుంటాం. ప్రజల క్షేమమే మా లక్ష్యం. అందుకే త్రాగునీటి ట్యాంకర్లను తరచూ శుభ్రపరుస్తూ, ఆరోగ్య రక్షణకు కట్టుబడి పనిచేస్తాం” అని తెలిపారు.గ్రామంలో స్వచ్ఛమైన నీటి సరఫరా ఉండేందుకు గ్రామపంచాయతీ నిరంతరం చర్యలు తీసుకుంటమని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లేష్ వార్డ్ మెంబెర్ నరేష్ రాములు గోవర్ధన్ రెడ్డి లక్ష్మయ్య కృష్ణయ్య జంగమ్మ గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు



## పద్మశాలి వర్సెస్ సేవాలాల్ కడపగండి తండా మ్యాచ్ ప్రారంభానికి టాస్ వేసి క్రీడలు ప్రారంభించిన సీనియర్ క్రికెటర్ బ్రహ్మర్షి పగిడిమర్రి శ్రీనివాస శర్మ

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఎస్ ఎన్ పి ఎల్ సీజన్ 5 లో భాగంగా 5వ రోజు 3 వ మ్యాచ్ పద్మశాలి వర్సెస్ సేవాలాల్ కడపగండి తండా మ్యాచ్ నీ టాస్ వేసి క్రీడలను ప్రారంభించిన సీనియర్ క్రికెటర్ బ్రహ్మర్షి పగిడిమర్రి శ్రీనివాస శర్మ, వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నారాయణపూర్ గ్రామంలో నాడు క్రికెట్ ఆటలు ప్రారంభించింది మేమేనని తెలిపారు, 1983 జూన్ 9 నుండి 25 వరకు ఇంగ్లాండ్ మరియు వేల్స్ లో జరిగింది ఆ మ్యాచ్ లో ప్రపంచ కప్ భారత్ గెలవడంతో ఆనాడు గ్రామంలో ఎవరు ఊహించని సంబరాలు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాసం కుడారై మహోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 11జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలో ఇటిక్యాల గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా ఆదివారం రోజున కుడారై మహోత్సవం పండితులు రామకృష్ణ మాచార్యులు, వెంకటరమణా చార్యులు వెంకటకృష్ణచార్యులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కనుల పండుగగా నిర్వహించారు.. కొత్త పాత్రలలో పాయసమును ఉంచి స్వామివారికి నైవేద్యమును సమర్పించారు.. అనంతరం భక్తులందరికీ పాయసం పాత్రలు అందజేశారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి భక్తులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయి కృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు బోడుగం మల్లారెడ్డి, రఘునాథ ఆచార్యులు, సురకంటి నాగిరెడ్డి, కనపర్తి శ్రీనివాస్, ఉట్నూరి గంగాధర్, నాయకులు సాయ గౌడ్, గంగారెడ్డి, సామల వేణు, కొల్లూరు వేణు, అనుపురం లింబాద్రిగౌడ్, నారాయణరెడ్డి, రాజారెడ్డి, యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో నాదర్ గుల్, బడంగ్ పేట, బాలాపూర్ కు కొత్త అధ్యక్షులు

**-సామాజిక సమీకరణ పాటించి.. పార్టీ పదవుల భర్తీ:**

**-మహేశ్వరం నియోజకవర్గాన్ని ప్రత్యేక జోన్ చేసేందుకు కృషి: కె ఎల్ ఆర్**

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 11 : జిహెచ్ఎంసి లో విలీనం చేసిన నాదర్ గుల్, బడంగ్ పేట, బాలాపూర్ డివిజన్లను హైదరాబాద్ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కసరత్తు చేస్తున్నామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి చెప్పారు.త్వరలో డివిజన్ల వారీగా పార్టీ పదవులను భర్తీ చేయనున్న నేపథ్యంలో... నాదర్ గుల్, బడంగ్ పేట డివిజన్ల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వివిధ విభాగాల నేతలు తుక్కుగూడ కార్యాలయంలో కే ఎల్ ఆర్ తో భేటీ అయ్యారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... పార్టీ పదవుల్లో సామాజిక సమీకరణ, సీనియార్టీ, పనికి చేసే నాయకులకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని నాదర్ గుల్ కాంగ్రెస్ నేతలకు సూచించారు.యువజన కాంగ్రెస్ కు జిహెచ్ఎంసి ఎన్నికల్లో అవకాశం త్వరలో జరగనున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ కు అవకాశం కల్పించాలని కె ఎల్ ఆర్ ను... ఆ విభాగం మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షులు సుభాన్ యాదవ్ కోరారు. ఆయన అభ్యర్థనపై స్పందించిన కిచ్చెన్న... టీపీసీసీ సహా పార్టీ అధినాయకత్వం దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు.రిజర్వేషన్లు ఏవైనా హస్తందే హవాపాత బడంగ్ పేట కార్పొరేషన్ పరిధిలో మూడు డివిజన్లల్లో పార్టీ పదవులు భర్తీ తర్వాత జిహెచ్ఎంసి పై దృష్టి పెట్టాలని నేతలను కిచ్చెన్నగారు కోరారు.మహేశ్వరం నియోజకవర్గం సహా పక్క నియోజకవర్గాల డివిజన్లను కలుపుతూ... ప్రత్యేక జోన్ ఏర్పాటు చేసే ప్రక్రియను పరిశీలిస్తున్నట్లు లక్ష్మారెడ్డి.. కాంగ్రెస్ నేతలకు వివరించారు.ఈ కార్యక్రమంలో నాదర్ గుల్, బడంగ్ పేట, అల్మాస్ గూడ, గుర్రంగూడ, బాలాపూర్ గ్రామాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇప్పపహాడ్‌లో నాటు సారా ఉగ్రరూపం

కల్వకుర్తి, జనవరి 11 వార్త మిర్రర్ ప్రతినిధి:– ఊర్కొండ మండలం ఇప్పపహాడ్ గ్రామంలో నాటు సారా అక్రమంగా అమ్మకాలు జరుగుతున్నాయని యువజన కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు జెట్టి హరికృష్ణ ఆరోపించారు. గ్రామంలో నాటు సారా తాగడం వల్ల ప్రజలకు కంటి చూపు కోల్పోవడం, తీవ్రమైన అనారోగ్య సమస్యలు, వివిధ వ్యాధులు కలుగుతున్నాయని తెలిపారు. అంతేకాకుండా సారా మత్తుకు అలవాటుపడిన వ్యక్తుల కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయి రోడ్డుపాలు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అక్రమ సారా విక్రయాల పై తక్షణమే అధికారులు స్పందించి, నాటు సారా అమ్ముతున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామ ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు.

# హిందువుల ఐక్యతను చాటిచెప్పే మహాసభను విజయవంతం చేద్దాం

**-రోహింగ్యాల అక్రమ నివాసాలతో భద్రతకు ముప్పు - శ్రీరాములు అందెల**

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 11 : ఇటీవల బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా, అలాగే మన ప్రాంతాల్లో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలకు వ్యతిరేకంగా ఈ నెల 24న నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ సర్కిల్లోని మీర్పేట్ డివిజన్లో సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు రాఘవ రెడ్డి ప్రధాన కార్యదర్శి రావినూతల శశిధర్ మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు ఉత్సవ సమితి ఉపాధ్యక్షులు ఆలే భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న దాడులు తీవ్రంగా ఖండించదగినవి.. ..ఇవి కేవలం హిందువులపై మాత్రమే కాదు, మానవ హక్కులపై జరుగుతున్న దాడులు... ప్రపంచం మొత్తం దీనిపై స్పందించాలి అని అన్నారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ హిందువులపై ఎక్కడ దాడులు జరిగినా హిందూ సమాజం మొత్తం ఒక్కటిగా స్పందించాలి అని, మన ప్రాంతాల్లో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాల వల్ల దేశ భద్రతకు, స్థానికుల జీవన విధానానికి ముప్పు ఏర్పడుతోంది అని... దీనిపై ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలి అని ఈ మహాసభ ద్వారా ప్రజల గొంతుకను బలంగా వినిపించాలి అని తెలిపారు. ఈ మహాసభ రాజకీయాలకు అతీతంగా హిందూ సమాజ ఆత్మగౌరవానికి సంబంధించినది. ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా పాల్గొని సభను చారిత్రాత్మకంగా విజయవంతం చేయాలి అని పిలుపునిచ్చారు. సభ విజయానికి కార్యాచరణపై చర్చసమావేశంలో సభ నిర్వహణ, ప్రచారం, జనసమీకరణపై విస్తృతంగా చర్చించారు. హిందూ సంఘాలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనేలా ప్రణాళికలు రూపొందించాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి నాయకులు సంజయ్ గణాతే, కీసర గోవర్ధన్ రెడ్డి, కోడూరు సోమేశ్వర్, చిల్లంపల్లి రాజశేఖర్, బిజెపి అధ్యక్షులు ముఖేష్ ముదిరాజ్, భిక్షపతి చారి, పెండ్యాల నరసింహ, మాజీ కార్పొరేటర్లు, వివిధ క్షేత్రాల నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిలో యాదవ ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలి: యాదవ సంఘం క్యాలెండర్ల ఆవిష్కరణ



మిర్యాలగూడ , జనవరి 11:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్, యాదవ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్య యాదవ్ ల అధ్యక్షతన నియోజకవర్గ వ్యాప్తంగా గెలుపొందిన యాదవ సర్పంచుల కు ఉపసర్పంచ్ లకు ఆదివారం ఘనంగా సన్మానించి, అఖిలభారత యాదవ సంఘం నేత జంగా లక్ష్మణ్ యాదవ్ ఆధ్వర్యంలో రూపొందించిన కాలమానినీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి బట్టు రమాదేవి వెంకట్ యాదవ్, సర్నాల వెంకన్న యాదవులు మాట్లాడుతూ కాలమానినీ యాదవుల ఐక్యత కోసం పనిచేస్తుందని ఇంతమంది యాదవులను ఒకే దగ్గర సేకరించి కాలమానినీ రూపొందించడం అభినందనీయమని అన్నారు. గెలుపొందిన సర్పంచులు వారి గ్రామాలలో అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతూ కీలకపాత్ర పోషించాలని, అలా పోషించినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. గెలుపొందిన సర్పంచులు జక్కుల రమణ ఎల్లయ్య యాదవ్, కునుకుంట్ల అంజయ్య, గుండెబోయిన వెంకన్న, రాయనబోయిన పుల్లయ్య, చిలకల మురళి, ఉపసర్పంచ్లు చిలుకల సతీష్, గుండెబోయిన మల్లయ్య, గోవిందు చిట్టెమ్మ, చిర్ర మల్లేష్ లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు జడ రాములు, యాదవ సంఘం పట్టణ అధ్యక్షుడు పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, కంచుగట్ల లింగయ్య, కన్నెబోయిన వెంకటేశ్వర్లు, గుడిపాటి మట్టయ్య యాదవ్, డిబిఆర్ యాదవ్ , కట్టెబోయిన లక్ష్మణ్ యాదవ్, యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అర్వ అశోక్, చిర్ర మల్లయ్య కలికినబోయిన కోటయ్య, గంగుల బిక్షం, బచ్చనబోయిన మహేష్, బొమ్మనబోయిన శ్రీనివాస్, చెవుల రాము, వెంకట్ రాములు,చిమట శ్రీను, పుట్టపాక శ్రీనివాస్, పెద్ద బోయిన వెంకటేశ్వర్లు, చిలుకల అబ్బులు, గుడిపాటి రవి, పొన్నబోయిన మధు, పగిడి రామకృష్ణ పాల్గొన్నారు

# ముగ్గులు తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలిసీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల

మిర్యాలగూడ, జనవరి 11:-( వార్త మిర్రర్) తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి కోరారు. ఐద్వా, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో హౌజింగ్ బోర్డు కాలనీ 15వ వార్డులో ఆదివారం ముగ్గులు పోటీలు నిర్వహించారు. గెలుపొందిన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతోపాటు పాల్గొన్నవారికి కన్సోలేషన్ బహుమతులు అందచేసి ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా మహిళలు ముగ్గులు వేశారని కొనియాడారు. మహిళల పట్ల ఇంకా వివక్ష కొనసాగుతుందని, ప్రభుత్వాలు మహిళలకు అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పించి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చట్టాలు తీసుకురావాలన్నారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. తెలంగాణ సంస్కృతిని కాపాడేవిధంగా ప్రభుత్వం నిధులు కేటాయించాలన్నారు. మహిళల్లో ప్రతిభను వెలికితీసేందుకు ఐద్వా, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, బావండ్ల పాండు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, ఐద్వా నాయకులు పాదూరి గోవర్ధన, అరుణ, ఉర్మిళ, కౌసల్య, కరీమున్నీసాబేగం, పూలమ్మ,వెంకటరెడ్డి, లక్ష్మీనారాయణ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతిభను గుర్తించడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యం.. గుండగోని భరత్ గౌడ్

**బిజెపి జిల్లా అధ్యక్షులు కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తి హర్ష కిరణ్ ఆధ్వర్యంలో బౌద్ధ నగర్ లో కన్నుల పండువగా ముగ్గుల పోటీలు**

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 11 .....సికింద్రాబాద్ నియోజకవర్గం బౌద్ధ నగర్ డివిజన్ న్యూ అశోక్ నగర్ లో బిజెపి నాయకురాలు కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తి హర్ష కిరణ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు గుడ్డగాని భరత్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో మహిళలను అన్ని రంగాలలో ముందుకు తీసుకపోవడమే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లక్ష్యమని అన్నారు. ఈ ముగ్గుల పోటీలో చాలా చక్కటి ముగ్గులు వేసి దేశభక్తిని దైవభక్తిని చాటే విధంగా ముగ్గులు వేయడం చాలా సంతోషమని అన్నారు. మహిళలను పిల్లలను వాళ్లలో దాగివున్న సృజనాత్మక ను బయటికి తీసి వారి ప్రతిభను గుర్తించాలని వారిని ప్రోత్సహించాలని భరత్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమం ఎంతో అట్టహసంగా నిర్వహించిన మేకల కీర్తి హర్షకిరణ్ భరత్ గౌడ్ అభినందించారు. అనంతరం పోటీలో గెలిచిన విజేతలకు బహుమతులను అందజేశారు. పోటీలో పాల్గొన్న అందరికీ ప్రత్యేక

బహుమతులు మేకల కీర్తి హర్షకిరణ్ అందజేశారు. అనంతరం మేకల కీర్తి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడమే నిస్వార్థంగా పనిచేయడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యమని నిరంతరం ప్రజలతో మమేకమై పనిచేయడం జీవితానికి తృప్తినిస్తుందని మేకల కీర్తి హర్షకిరణ్ అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ద్వారా అనేక మందికి ఉపాధి అవకాశాలు కల్పించానని, భవిష్యత్తులో వారిని అన్ని విధాలుగా ఆదుకుంటానని కార్యకర్తలే నా బలమని నరేంద్ర మోడీ, కిషన్ రెడ్డి నాయకత్వంలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని రాజకీయంగా మీ తోడు ఉండాలని కార్యకర్తలను ప్రజలను మేకల కీర్తి హర్షకిరణ్ కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మేకల సారంగపాణి, రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, కందటి నాగేశ్వర్ రెడ్డి, శారదా మల్లేష్, అజయ్ నాయుడు, ఆకారం రమేష్, శ్యాంసుందర్, అనూష, నాగరాణి, శోభ, భాగ్యమ్మ, యాదమ్మ, హనుమంతు ముదిరాజ్, అంబాల రాజేశ్వరరావు, ఇవి నరేష్, ఆదర్శ్ కుమార్, శ్యాశీసుందర్, సాయి దత్తు, వనమాల శ్రీనివాస్, ఈ ఎల్ ప్రతాప్ కుమార్, ఓములు, శ్యాం కుమార్, దేవుడు కుమార్, లడ్డు, బైరి సురేష్ అమరావతి, సత్యనారాయణ, అరవింద్, శ్రీనివాస్ , సతీష్ రాజు ముదిరాజ్ , మధు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం 2026 క్యాలెండర్ భరత్ గౌడ్ ఆవిష్కరించారు.

# శబరి యాత్రకు బయలుదేరిన లాలాపేట్ అయ్యప్ప స్వాములు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 11 : అయ్యప్ప దీక్ష చేపట్టి41 రోజులపాటు కఠినమైన నియమ నిబంధనలు పాటించి శబరి యాత్రకు బయలుదేరారు లాలాపేట్ అయ్యప్ప స్వాములు. రమేష్ గుప్తా గురు స్వామి ఆధ్వర్యంలో లాలాపేట్ లోని అయ్యప్ప దేవాలయంలో 30 మంది అయ్యప్ప స్వాములు ఇరుముడి కట్టుకొని శబరి యాత్రకు బయలుదేరారు. స్వామియే శరణమయ్యప్ప నినాదాలతో ఊరేగింపుగా లాలాపేట్ ప్రధాన రహదారి వెంబడి నడుచుకుంటూ పాదయాత్ర సాగించి అనంతరం కాచిగూడ రైల్వే స్టేషన్ కు బయలుదేరారు. అక్కడి నుండి ట్రైన్ లో వెళ్లి కేరళలోని శబరిమల కొండపై వెలసిన అయ్యప్ప స్వామిని దర్శించుకుని అయ్యప్పకు ఇరుముడి సమర్పించి శబరి యాత్ర ముగించుకొని రానున్నారు. ఈ యాత్రలో అయ్యప్ప స్వాములు ఎల్.ఎల్.బి శ్రీనివాస్, బాబా అశోక్, మామ శీను, రైల్వే శీను, మల్లికార్జున్, పోలీస్ వెంకట్ తో పాటు పలువురు అయ్యప్ప స్వాములు శబరిమలకు బయలుదేరారు.

# మంత్రిపై అసత్య ప్రచారాలు మానుకోవాలి : ఎండి రహీం షరీఫ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధితెలంగాణ రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీద వస్తున్న అసత్య ప్రచారాన్ని మునుగోడు నియోజకవర్గ మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఖండించారు.తెలంగాణ ఏర్పాటులో మంత్రి పదవిని సైతం త్యాగం చేసి తెలంగాణ రావడంలో కీలకపాత్ర పోషించి, నాడు తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడడానికి కారుకులైన కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై కొన్ని టీవీ ఛానల్ లో పత్రికలు కొన్ని రాజకీయ పార్టీ నాయకుల అండతో చేస్తున్న విచప్రచారం తీవ్రంగా ఖండించారు.ఈ తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది పేద ప్రజలకు అండగా ఉంటూ ఎంతో మందిని విద్యార్థులను చదివిస్తూ , ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవలను అందిస్తూ, నిత్యం ప్రజలలో ఉండే వ్యక్తిని కించపరిచే విధంగా ప్రచారం చేస్తున్న కొన్ని ఛానల్లను తెలంగాణ నుంచి బహిష్కరించాలని వాటి ప్రసారాలు నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉన్నత చదువులు చదివి జిల్లా కలెక్టర్లు గా పనిచేస్తున్న మహిళల మీద కూడా ఇలాంటి విష ప్రచారాలు చేస్తుంటే , ఇక సాధారణ మహిళల పరిస్థితి ఏమిటి.వీటిపై సమగ్ర విచారణ జరిపి అసత్య ప్రచారం చేస్తున్న టీవీ చానళ్లు మరియు పత్రికలను వాటి ప్రసారాలను నిలిపివేయాలని కోరారు.

# పండుగల సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలి: మాజీ మేయర్ బండ కార్తీక చంద్రా రెడ్డి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 11 :ప్రతి పండుగకు ఒక ప్రత్యేకమైన సంస్కృతి, సంప్రదాయం ఉంటుందని, వాటిని కాపాడుతూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి అన్నారు.సంక్రాంతి పండుగను పురస్కరించుకుని తార్నాక గోకుల్ నగర్‌లో బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ముగ్గులు మన తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొన్నారు. ప్రతి ఇంటి ముంగిట వేసే ముగ్గులు మహిళల సృజనాత్మకతకు అద్దం పడతాయని అన్నారు.ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలను అభినందించిన బండ కార్తీక రెడ్డి, విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల చారి, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షురాలు యమున, మహిళా అధ్యక్షురాలు సుజాతమ్మ, వైస్ ప్రెసిడెంట్ సువర్ణ, కమిటీ సభ్యులు కృష్ణమోహన్, రవీందర్, సబిత చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 16 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్

మిర్యాలగూడ, జనవరి 11:-( వార్త మిర్రర్) రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలనలో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిర్యాలగూడ నియోజకవర్గం వ్యాప్తంగా మండలాల వారీగా 10లక్షల రూపాయల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను 16 మంది లబ్ధిదారులకు ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్, ఎమ్మెల్సీ కె. శంకర్ నాయక్ పంపిణీ చేశారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణం విద్యానగర్ కాలనీలో స్వగృహంలో చెక్కులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో, ఆపదలో ఉన్న వారు సిఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకుంటే మంజూరు చేయిస్తానన్నారు. సిఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నా, తాను మద్దతు ఇచ్చిన అభ్యర్థులను గెలిపించశీడి

### రాయికల్ మీడియా సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 11జగిత్యాల జిల్లా రాయికల్ పురపాలక సంఘం అభివృద్ధికి రేవంత్ రెడ్డి తో కలిసి పని చేస్తా. రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో గతంలో పని చేసిన కాంట్రాక్టర్ లకు 3 కోట్ల బిల్లులు కాంట్రాక్టర్ లకు చెల్లింపు చేయడం జరిగింది. నేడు పనులు జరుగుతున్నాయి. అగ్రిమెంట్ అయిపోయిన కాంట్రాక్ట్ లు ఈఓటి కింద అగ్రిమెంట్ పొడిగించి 4 కోట్ల పనులు రాయికల్ పట్టణం లో చేయటం జరిగింది..నిన్న 82 లక్షలతో నూతన పనులకు కలెక్టర్ ద్వారా అనుమతులు రావడం...రేవంత్ రెడ్డి హయంలో 1 కోటి తో మున్సిపల్ పార్కు అభివృద్ధి చేస్తున్నాం. 20 లక్షల తో డివైడర్ పనులు, 15 కోట్ల రాయికల్ పట్టణ అభివృద్ధి కి నిధులు మంజూరు అయ్యాయి.15 కోట్ల లో 3.15 కోట్ల సీసీ రోడ్లు డ్రైనేజీ లు పనులు..పట్టణం లో జంక్షన్ ల అభివృద్ధి కి 1 కోటి కేటాయింపు, 5 కోట్ల నిధులు స్టార్మ్ వాటర్ డ్రైనేజీ కి 4 చోట్ల పెద్ద డ్రైనేజీలకి కేటాయింపు చేయటం జరిగింది. వర్షాకాలం లో వరద నీటికి శాశ్వత పరిష్కారం దిశగా ఆలోచన చేయటం జరిగింది. 15 కోట్ల తో రాయికల్ అభివృద్ధి చేస్తాం. పార్కు ఓపెన్ జిమ్ ల కోసం 50 లక్షలు కేటాయింపు చేయటం జరిగింది. సీసీ డ్రైన్ కల్వర్టు 3 కోట్ల రూపాయలు, గ్రేవియార్డ్ అభివృద్ధి కోసం 50 లక్షలు. 1 కోటి రూపాయలు రాయికల్ రామాజీ పెట్ వీధి దీపాలు లైట్ కోసం..9 ప్యాకేజీ 15 కోట్ల ఆన్లైన్ టెండర్ లు కూడా అతి త్వరలో నిర్వహిస్తాం అన్నారు. నన్ను గెలిపించిన ప్రజలకు అభివృద్ధి చేసి చూపిస్తా..డి 52 లో తుమ్ పెట్టి పెద్ద చెరువులో వేసవి లో జలకళ సంతరించేలా చేయటం జరిగింది. మున్సిపల్ శాఖ మంత్రి ముఖ్యమంత్రి కావడం తో రాయికల్ జగిత్యాల మున్సిపాలిటీ ల అభివృద్ధి సాధ్యం అవుతుంది. ముఖ్యమంత్రి కి అనుకూలంగా మద్దతుగా పని చేస్తున్నానని అన్నారు. 2025 జూలై నుండి అన్ని వార్డులలో 6 కోట్ల 42 లక్షలు పనులు జరిగాయని, రాబోయే రోజుల్లో 15 కోట్ల తో మరింత అభివృద్ధి సాధ్యం అన్నారు. నేను ఎమ్మెల్యే గా రాయికల్ పట్టణం లో 27 కోట్ల పనులు పూర్తయ్యి పురోగతి లో ఉన్నాయి. స్థానిక నాయకులకు గతంలో నుండి కాంగ్రెస్ పార్టీ తో పని చేసిన అనుబంధం ఉంది అని, ప్రభుత్వం బలోపేతం అయితేనే పార్టీ బలంగా ఉంటుంది...బిఆర్ఎస్ హయంలో అన్ని పార్టీల నుండి గెలిచిన వాళ్ళను పార్టీ లోకి తీసుకొని మంత్రి పదవులు కూడా ఇచ్చారు...ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నా అని తాను మద్దతు ఇచ్చిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను మీడియా ముఖంగా కోరారు. ప్రభుత్వం తో కలిసి పని చేయటానికి యువత, సీనియర్ నాయకులు ముందుకు రావాలి అని, అన్ని వేళలా అందుబాటులో ఉండి సేవా చేస్తా అన్నారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాయకులు మోర హనుమండ్లు, గంద్ర రమాదేవి అచ్యుత రావు, ఏనుగు మల్లారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రావు, కోల శ్రీనివాస్, మ్యకల కాంత రావు, సింగని రమేష్, మోర రామ్మూర్తి, మహేంద్ర బాబు, ఆడిపూ లక్ష్మీ నారాయణ, రాజేష్, చంద్ర, తేజ పటేల్, శివ, సంజీవ్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా ఉద్యమిస్తాం

### బీసీ సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ల ఆవిష్కరణ

### బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు ముదిరాజ్

మిర్యాలగూడ జనవరి 11:-( వార్త మిర్రర్) బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీలంతా ఉద్యమించాల్సిన సమయం వచ్చిందని బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ అన్నారు. ఆదివారం బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ రూపొందించిన బీసీ సంక్షేమ సంఘం నూతన క్యాలెండర్ ను మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో కొత్త అవకాశాలు సరికొత్త ఆనందాలు మీ జీవితాన్ని నింపాలని ప్రతి రోజు సంతోషంగా నవ్వులతో గడవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు రాజకీయంగా ఆర్థికంగా ఎంతో వెనుకబడి ఉన్నారని అన్ని రాజకీయ పార్టీలు కూడా బీసీలను వాడుకుని వదిలేస్తున్నాయన్నారు. బీసీలకు విద్యా ఉద్యోగ ఆర్థిక సామాజిక రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించే దిశగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య రజక బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్ బీసీ యువజన నాయకులు ఎస్పీ నాయుడు బాసాని లక్ష్మణ్ వెంకటేష్ శరన్ తేజ లక్ష్మణ్ నాయక్ స్వేరోస్ స్టేట్ కన్వీనర్ క్రాంతి సునీల్ కృష్ణకుమార్ కిరణ్ రవి వెంకట్ రాము మహేష్ సైదులు శ్రీనివాస్ సంతోష్ కుమార్ జస్వంత్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ రూపొందించిన బీసీ సంక్షేమ సంఘం నూతన క్యాలెండర్ ను మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ఆవిష్కరణలో మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో కొత్త అవకాశాలు సరికొత్త ఆనందాలు మీ జీవితాన్ని నింపాలని ప్రతి రోజు సంతోషంగా నవ్వులతో గడవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు రాజకీయంగా ఆర్థికంగా ఎంతో వెనుకబడి ఉన్నారని అన్ని రాజకీయ పార్టీలు బీసీలను వాడుకుని వదిలేస్తున్నాయన్నారు. బీసీలకు విద్యా ఉద్యోగ ఆర్థిక సామాజిక రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించే దిశగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య, రజక బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ యువజన నాయకులు ఎస్పీ నాయుడు, బాసాని లక్ష్మణ్, వెంకటేష్, శరన్ తేజ, లక్ష్మణ్ నాయక్, స్వేరోస్ స్టేట్ కన్వీనర్ క్రాంతి, సునీల్, కృష్ణకుమార్, కిరణ్, రవి, వెంకట్, రాము, మహేష్, సైదులు, శ్రీనివాస్, సంతోష్ కుమార్, జస్వంత్, ఈశ్వర్ పాల్గొన్నారు.

# వడ్డె ఓబన్న చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి .....

### ఓయూలో ఘనంగా ఓబన్న జయంతి వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 11...భారత స్వాతంత్ర్య తొలి సమరయోధుడు వడ్డె ఓబన్న చరిత్రను భావితరాలకు అందించేందుకు పాఠ్యపుస్తకాల్లో ముద్రించే దిశగా ఇటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఏఐఓబిసిఎస్ఏ నేషనల్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మనబోయిన సైదులు అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో ఆదివారం ఎంబీసీ స్టూడెంట్ ఫోరం కోఆర్డినేటర్ ఏరుగుదిండ్ల అశ్వన్ ఆధ్వర్యంలో ఓబన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య పోరాటంలో ఓబన్న ప్రదర్శించిన ధైర్య సాహసాలను స్మరించుకున్నారు. కిరణ్ కుమార్, సైదులు మాట్లాడుతూ..ఏదైనా ఒక యూనివర్సిటీకి ఓబన్న పేరును పెట్టాలన్నారు. మాతృ భూమి విముక్తి కోసం పోరాడిన ఓబన్న చరిత్ర కప్పిపెట్టబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన చరిత్రను వెలుగులోకి తీసుకురావడానికి వర్సిటీల్లో పరిశోధక కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర రాజధాని కేంద్రాల్లో వడ్డెర సంక్షేమ భవనం నిర్మించాలన్నారు. వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటుతో పాటు కార్పొరేషన్ పదవుల కేటాయింపుల్లో వడ్డెర సామాజికవర్గానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఓబిసి ఎ ఎస్ ఎ రాష్ట్ర అధ్యక్షులు శివ ముదిరాజ్, జాతీయ బిసి విద్యార్థి సంఘం కన్వీనర్ లింగం యాదవ్,జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ, బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి శివ యాదవ్, ఏఐఓబిసిఎస్ఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్, మహేష్, ఓయూ పూర్వ వడ్డెర సంఘం నాయకులు లోకేష్ ఉర్సు తదితరులు పాల్గొన్నారు

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కొమిరిశెట్టి ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ , 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఆదివారం ఆదర్శ్ నగర్ కాలనీ రోడ్డు నెంబరు 2లో , బాలాజీ నగర్ శారదా హైస్కూల్ దగ్గర మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు“ అని అన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరం కూడా మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము అని అన్నారు. ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపుపిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటిలోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీరక భంగిమలలో పనిచేయవలసి ఉంటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశవ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు“ అని అన్నారు. ఈ పోటీలలో 25 ం 25 మంది మహిళలు పాల్గొన్నారు. విజయలక్ష్మి కస్తూరి విజేతలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాళ్ళు రాణి, వరలక్ష్మి , ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# లాలాపేట్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 11...లాలాపేట్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో లాలాపేట్‌లోని తక్షశిల స్కూల్ ప్రాంగణంలో ఆదివారం ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు.ఈ పోటీల్లో పాల్గొన్న మహిళలు అందరూ ఎంతో నైపుణ్యంతో, ఆకర్షణీయంగా ముగ్గులు వేశారని సంఘ సభ్యులు, ప్రతినిధులు ప్రశంసించారు. ప్రతి ముగ్గ తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు నేతి రాముల గుప్తా, అధ్యక్షుడు మడి పడగ శ్రీనివాస్ గుప్తా, మహిళా విభాగం నాయకులు పాల్గొని, ఉత్తమ ముగ్గులు వేసిన మహిళలకు మొదటి నుంచి ఐదు బహుమతులు అందజేశారు. అలాగే మిగతా పాల్గొన్న వారికి కన్సోలేషన్ బహుమతులు అందించి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ముగ్గుల పోటీలను విజయవంతం చేశారు.

# ఆర్టీసీ బస్సు చార్జీలు పెంచి ప్రయాణికులను దోచుకోవడం బాధాకరంలిబిసి సంక్షేమ సంఘం నేత లింగం గౌడ్

మిర్యాలగూడ, జనవరి 11:-( వార్త మిర్రర్) పండగలు ఏదైనా ఆర్టీసీ వారు ప్రయాణికులను భారీ గా బస్సు దోచుకోవడం అనేది బాధాకరమని బిసి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగం గౌడ్ అన్నారు. ప్రతిరోజు హైదరాబాద్ నుండి మిర్యాలగూడకు బస్సు చార్జీ 330 రూపాయలు ఉండేదని ఇప్పుడు ఏకంగా 120 రూపాయలు పెంచి 450 చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీ చార్జీలు పెంచమని చెప్పిన ప్రభుత్వం సంక్రాంతి సందర్భంగా ఇంత పెద్ద ఎత్తున చార్జీలు పెంచి ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు

## బాలాపూర్ డివిజన్ లో వడ్డే ఓబన్న 209 వ జయంతి వేడుకలు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 11 : మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధిలోని బాలాపూర్ డివిజన్ లో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న 209 వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, నాయకులు బాలింగని జంగయ్య, తూళ్ళ నరహరి, నీరుడు శ్రీరాములు, గండికోట యాదయ్య, వరికుప్పల నర్సింహా, వరికుప్పల నాగులు, శ్రీను, శివ కుమార్, గుర్రం నరసింహ, శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో పలు ఆలయాలలో అభిషేకములు, హోమకార్యక్రమాల నిర్వహణ..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : సోమనాథ్ ఆలయం పై1025 లో గజిని మహమ్మద్ దాడి చేసి ఈరోజు నాటికి 1000 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జాతీయ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు అలాగే1951 లో పునర్నిర్మాణ జరిగి 75 పూర్తయిన సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని డివిజన్ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్లోని ఐదు దేవాలయాలలో అభిషేకం, హోమం లను నిర్వహించడం జరిగింది అదేవిధంగా అన్నప్రసాద వితరణ చేయడం కూడా జరిగింది. మియాపూర్ విలేజి శివాలయంలో జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్ మక్త మహబూబ్ పేట విలేజ్ గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో లక్ష్మీ నగర్, ఓంకార్ నగర్ లలో పారనంది నాగులు ఆధ్వర్యంలో న్యూ కాలనీ మియాపూర్ శివాలయంలో పత్తి బసవ శివ ఆధ్వర్యంలో అలాగే నడిగడ్డ తండ మియాపూర్ రత్నకుమార్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మనోహర్, రవిగౌడ్, శ్రీను రవీందర్ నాయక్, సిద్ధూ, శ్రీధర్, రాము, రవీందర్, వెంకట్ మొదలగు వారు పాల్గొనడం జరిగింది

## వెంకటేష్ గురు స్వామి కుటుంబం మొత్తం 30 ఏళ్లుగా మాలధారణ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 11 : సికింద్రాబాద్ నియోజకవర్గంలాలాపేట్ ఇందిరానగర్ కు చెందిన కుటుంబం గత 30 సంవత్సరాలుగా అయ్యప్ప మాల ధరించి అయ్యప్ప స్వామినీ దర్శించుకుంటున్నారు. సందర్భంగా వెంకటేష్ గురు స్వామి మాట్లాడుతూ ఆరు మంది తమ కుటుంబ సభ్యులం ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వామి మాల వేస్తున్నామని పేర్కొన్నారు. అయ్యప్ప స్వామి దయ వల్ల తామందరం సంతోషంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ సంవత్సరం కూడా 18సార్లు అయ్యప్ప మాల వేసిన సిద్దు గురుస్వామి, 15 సంవత్సరాలుగా అంజమ్మ, లల్లు, ప్రభాకర్, నిఖిల్ లు అయ్యప్ప మాల ధరించి లాలాపేట్ నుండి అయ్యప్ప స్వామి దేవాలయంలో ఇరుముడి కట్టుకొని శబరి యాత్రకు బయలుదేరారు.

## కాస్మోపాలిటన్ కాలనీలో మెగా ముగ్గుల పోటీలు

### ముగ్గుల పోటీలను ప్రారంభించిన బి.ఆర్.ఎస్ నేత

### జగదీష్ యాదవ్, కాలనీ అధ్యక్షులు రుద్ర లక్ష్మీనరసింహ

ఎల్బీనగర్ 11 జనవరిసంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మనసురాబాద్ డివిజన్ పరిధిలోని కాస్మోపాలిటన్ కాలనీలో మెగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథులుగా హాజరైన మన్సురాబాద్ డివిజన్ బి ఆర్ ఎస్ మాజీ అధ్యక్షుడు పోచబోయిన జగదీష్ యాదవ్ , కాలనీ అధ్యక్షులు రుద్ర లక్ష్మీ నర్శింహలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమములో సుధాకర్ రెడ్డి, రమేష్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, భాస్కర్, వెంకటేశ్వర్లు, శ్రీకర్, నగేష్ యాదవ్, వెంకట్ నాంపల్లి, గణేష్ యాదవ్, చిన్న, బలరాం, కాలనీ వాసులు, మహిళాలు పాల్గొన్నారు.